




***16***

## కొంచం ఆత్మావలోకనం

ఇవాళ కాస్త పెద్ద టాపిక్ డిస్కస్ చేస్తున్నట్లు అనిపిస్తోందా? అంత లేదు లెండి గానీ, కొన్ని నెలలు, వారాలు, కొన్ని రోజులు చాలా తేడాగా ఉంటాయి. ఏమీ ఆలోచించకుండా బ్రతికేవాళ్ళ గురించి కాదు గానీ, ఈ థింక్ జీవులతో కుంచం కష్టం. ముఖ్యంగా నాలాంటి వాళ్లకి, మార్చ్ నెల వైరాగ్యం లాంటిది వస్తూ ఉంటుంది. కొన్ని, కొన్ని మంచి పుస్తకాలు, ఇంకొన్ని మంచి పాటలు లేకపోతే ఏమైపోయి ఉండేవాళ్ళమో కదా !

మనం ఏమిటి? ఈ అన్వేషణ ఎందుకు ? అనే ప్రశ్న పీడించని, చదువరి, థింక్ జీవి ఉండరు అంటే సందేహం లేదు. ఎందుకు? ఈ తపనలూ? ఏ తత్వం తెలుసుకోవటానికి అర్ధం కాదు. తలచుకోనేటంత లో, గడిచిపోతున్న రోజులూ, సంవత్సరాలూ మనకేం నేర్పుతున్నాయి? ఇదే అన్వేషణ .. బుద్ధుడి నుండీ, రమణ మహర్షి నుండీ.. ఓషో , ఇంకా చాలా చాలా మంది వరకూ.. ఏమీ చేయమా అంటే ? చేస్తాం.. we make ..

We make careers, children, assets.. infact we make many many materials..! చిత్రకారుడు వాంగో అంటాడు –“ జీవితం ఎంత శూన్యంగా ఉన్నా, అర్ధరహితంగా అనిపించినా, ఎంత నిరుత్సాహపరచినా, శక్తి, ఉత్సాహం, చలనం ఉన్న మనిషి ఏదో వొకటి చేసే తీరతాడు. తన నిరుత్సాహపు సంకెళ్ళను విదిలించుకొని ఏదో వొక సృజన చేస్తాడు!” వోకోసారి ఆశ్చర్యం వేస్తుంది. ఎక్కడి నుండి వస్తుంది ఆ శక్తి అని ! అలాంటి శక్తి ఉన్న వొక మనిషి పరిచయం, ఆయన రాసిన నవల చదవటం జరిగింది. దాని పరిచయం ఇవాళ మన మాటా –మంతీ

కవిగా మూలా సుబ్రహ్మణ్యం చాలా మందికి పరిచయం, కానీ నావరకూ నాకు నవలా రచయితగా ఇటీవలే పరిచయం. ‘ఆత్మనొక దివ్వెగా  నవలతో. ఇది నవ్య వారపత్రిక లో పబ్లిష్ అయింది సీరియల్గా . ఇక రచయిత విషయానికొస్తే, ఇంటెల్ లో పెద్ద పోస్ట్ లో పనిచేసి సడన్గా బుడుగు లైఫ్ లో మళ్ళీ రీసెర్చ్ చేద్దామని తన సీగాన పెసూనాంబ ( అదేనండీ ఆయన భార్య) నీ, ఇద్దరు పిల్లల్నీ బెంగళూరు నుండి , ఖరగ్పూర్ కి క్రాష్ లాండింగ్ చేయించి, మళ్ళీ చదువుకుంటున్నారు. అంటే అదే రీసెర్చ్ అసిస్టెంట్ గా. నిజానికి భలే సంతోషం అనిపించింది. సైంటిస్ట్ గా ఆయనేమిటో నాకు తెలీదు. బట్, తనని తాని అన్వేషిస్తూ, తనకి నచ్చిన పని, కుటుంబ సహకారంతో చేయటం నిజంగా ముచ్చట కలిగించే విషయం.

ఆయన దగ్గర అతని నవల పీడీఫ్ ఫార్మ్ లో తీసుకున్నాను. తీరిగ్గా చదువుదాంలే అనుకున్నాను. వెంటనే చదివించేసారు. చాలా రోజులకి, వొక కాన్ఫ్లిక్ట్ ని ఎంజాయ్ చేస్తూ చదివిన ఫీల్ కలిగింది. సుబ్రహ్మణ్యం గారు, త్రిపుర కి వొక గొప్ప ఫ్యాన్ అని తెలుసు. కానీ, వొక నవలని పూర్తిగా అన్వేషణ ఫీల్ తో, ప్రతీ వాక్యం మళ్ళీ ఆది చదివించేలా రాసారు.

కథ క్లుప్తంగా చెప్పాలంటే, వొక మల్టీ నేషనల్ ఉద్యోగి గోపాల్, సదా బిజీగా ఉన్నప్పటికీ, అతని క్లాస్మేట్ శివ ని మరచిపోడు. శివ జ్ఞాపకాలని, అతని భార్య కల్యాణితో పంచుకుంటాడు. ప్రపంచానికి శివ వొక తేడా మనిషి, వొక తాపసి, అన్వేషి. అతను వాళ్ళ ఫ్రెండ్స్ లో అంతర్లీనంగా ఉన్న కళల్నీ, వాళ్ళ కలల్నీ సాకారం చేస్తాడు. ఇవేవీ శివ కాన్షస్ గా చేయడు, కాన్షస్ గా చేసేది, భక్తీ కాదు, జీవితం కాదు అన్నట్టు గా చేస్తాడు. శివ అంతే. గోపాల్ అనుభవాల నుండి, శివని తెలుసుకున్న కల్యాణి, తాను కూడా తనని తెలుసుకోవాలి అనుకుంటుంది. తనకిష్టమైన పల్లె పదాలూ, జానపదం రికార్డ్ చేసే పని తలకేత్తుకుంటుంది, ఎంతో ఇష్టంగా ఆ పని చేస్తున్న కల్యాణి, తాను ప్రెగ్నంట్ అని తెలుసుకొని, భర్తకి చెప్తుంది. వాళ్ళకో కూతురు పుడుతుంది. ఈ జానపదాలు రికార్డ్ చేసే క్రమంలో, పాము కాటేసి కల్యాణి చనిపోతుంది. కల్యాణి తనకేదో చెప్పాలి అనుకుంటోంది అనుకుంటాడు గోపాల్. ఆమె చేసిన రీసెర్చ్ బుక్ గా వేద్దామని , ఆమె డైరీలు చదువుతాడు. పుట్టిన పాప తన కూతురు కాదు, కల్యాణి యాత్రలలో ఆకస్మికంగా జరిగిన కలయిక వల్ల పుట్టిన పాప అని తెలుసుకుంటాడు. అక్కడినుండీ గోపాల్ లో మధన, అన్వేషణ మొదలవుతాయి. అతను, తన జీవితాన్ని ఎలా మలచుకున్నాడో, పాపని ఎలా పెంచాడో అన్నది మిగతా నవల అంతా..!

నవలనీ, కేరక్టర్ల నీ కాసేపు పక్కన పెడితే , ఇదో గొప్ప కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ పుస్తకం. ఈ రచయితతో నేను, ఏకీభవించని విషయాలు చాలానే ఉన్నా.. ఈ కొన్ని కొటేషన్లు ఇప్పటికే కాదు, ఎప్పటికీ మనకి మనం అన్వయించుకొనేలా పనికొస్తాయి.

ఉదాహరణకి చాలా కొన్ని మాత్రం ఇక్కడ :

- అవునా ఏమీ ఆశించకుండా ఏదో ఒకటి చేసుకుపోయేవాళ్ళు అడుగడుగునా మనకి కనిపిస్తారు.. ఒక విధంగా ప్రపంచం వీళ్ళ వల్లే నడుస్తుంది. వాళ్ళల్లో పసిపిల్లల అమాయకత్వం, ప్రపంచం అంతా తమకోసమే అన్నంత స్వార్ధం కూడా ఉంటుంది.
- వొకర్ని కలిసిన కొన్ని క్షణాల్లోనే మనం మారొచ్చు. ఎందుకంటే, వానబొట్టు ఆల్చిప్ప ని తాకేది వొక క్షణమే ..!
- జీవితంలో ఎన్నో మైలురాళ్ళు, అక్షరాభ్యాసం, చదువు, ఉద్యోగం, పిల్లలు, పెళ్లి.. ఇలా దేన్నీ తీసుకున్నా మనల్ని బంధాల్లోకి లాగేదే.. ఈ రిటైర్మెంట్ మాత్రం బంధాల్లోనుంచి స్వేచ్చలోకి
- మొగ్గని చిత్రిక పడితే పువ్వు అవుతుందా? .. ( కార్పోరేట్ చదువుల మీద, పోటీ ప్రపంచం మీద )

ఇలా చెప్తూ పోతే ఎన్నో, ఈ తరపు కాన్ఫ్లిక్ట్ ని చాల బాగా చిత్రించారు. దేనికోసం ఏది, ఎంతవరకూ వదులుకోవాలి ? వదులుకోగలం అన్న విషయాన్నీ ఇంత కూలంకషం గా చర్చించిన నవల, అది కూడా మేల్ పాయింట్ అఫ్ వ్యూ నుండి తెలుగు నవల అవటం నాకు గర్వంగా ఉంది.

మరోసారి , మరిన్ని విషయాలతో, కొత్త అన్వేషణలతో కలుద్దాం.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments